

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | శుక్రవారం 01 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఓటర్ల చైతన్యం

- చెదురుముదురు ఘటనలు మినహా.. పోలింగ్ ప్రశాంతం

8లో...



నివారణ ఒక్కటే మార్గం

- నేడు వరల్డ్ ఎయిడ్స్ డే
- అవగాహన అంతంత మాత్రమే
- విస్తృతం చేయాలని వైద్యాధికారుల సూచనలు

3లో...



అభ్యర్థుల భవితవ్యం..
ఈవీఎంలో భద్రం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతం
- కొన్ని చోట్ల మొరాయించిన ఈవీఎంలు
- గతంతో పోలిస్తే తగ్గిన పోలింగ్ శాతం
- ప్రభావం చూపిన ఓట్లు గల్లంతు
- స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరిన ఈవీఎంలు
- 3న ఫలితాలు.. సర్వత్రా ఉత్కంఠ



నిజామాబాద్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5 గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం

నియోజకవర్గం	ఉదయం 9 గంటలు	11 గంటలు	మధ్యాహ్నం 1	3 గంటలు	5 గంటలు	2018లో ఓట్ల శాతం
ఆర్మూర్	8.00	16.74	35.60	52.26	76.01	79.04
బోధన్	14.29	23.10	36.41	58.75	71.08	81.38
బాన్సువాడ	13.36	28.51	53.20	62.15	81.26	84.14
నిజామాబాద్ అర్బన్	6.82	24.32	33.41	46.11	62.56	62.67
నిజామాబాద్ రూరల్	8.74	22.80	43.38	60.83	76.42	79.17
బాల్కొండ	7.30	14.65	38.90	62.21	79.03	79.74
జుక్కల్	7.43	22.43	43.24	57.43	81.61	85.59
ఎల్లారెడ్డి	11.02	25.24	45.61	62.70	83.16	86.33
కామారెడ్డి	11.09	26.02	34.62	57.16	74.86	78.86

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో చెదురుముదురు ఘటనలు మినహా.. మిగతా అంతటా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ముసలిముతకా తేడా లేకుండా ఎన్నికల కేంద్రాలకు బారులుతీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకుని సంబరపడ్డారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. అయితే గత 2018 ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతం తగ్గింది. అర్బన్‌లో మరింత తగ్గడం ఆందోళనకరం. ప్రతి నియోజకవర్గంలో పోలింగ్ శాతం తగ్గింది. అయితే ఓట్ల గల్లంతు కావడం.. ఒక పోలింగ్ కేంద్రం బదులు మరో పోలింగ్ కేంద్రాలకు ఓట్లను మార్చడంతో దూరాభారంతో ఎక్కువ మంది ఓటు హక్కును వినియోగించు కోలేకపోయారు. ఇక ముందస్తు గా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయకపోవడంతో.. ఓటర్లు గుర్తింపుకార్డులతో పలు పోలింగ్ కేంద్రాలకు తిరుగుతూ కనిపించారు. ఇక ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఓట్లు గల్లంతయ్యాయని పలువురు ఓటర్లు ఆందోళన చేశారు. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు తరలించారు. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. మిగతా 2లో...





ఓటుహక్కు వినియోగించుకున్న కలెక్టర్‌లు రాజీవ్‌గాంధీ, జీతేశ్

కామారెడ్డిలో స్వల్ప ఉద్రిక్తత

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల బాహాబాహీ
- రేవంత్‌రెడ్డి తమ్ముడు వచ్చి నోటు పంచుతున్నారని రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ నాయకుల నిరసన

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకులు హైడ్రామా చేసి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. గురువారం పోలింగ్ మొదలైన కొద్దిసేపటికి మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డితో పాటు అతని అనుచరులు ఓటర్లకు డబ్బులు పంచుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నాడని, కొండల్ రెడ్డి లోకల్ కాదని, ఈ నియోజకవర్గంలో అతనికి ఓటు హక్కు లేదని అతనినీ ఇక్కడ నుంచి పంపించి వేయాలని, పంపించే వరకు ఇక్కడి నుంచి లేచేది లేదంటూ



బైటాయించి ఆందోళన చేస్తున్న కార్యకర్తలు, నాయకులు

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజుబుద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నెట్టు వేణుగోపాలరావు మిగతా 2లో...

9న ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తాం

- ఓటమి అంచున ఉంటే కేసీఆర్ స్థానాలు మారుస్తాడు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

ఎప్పుడైతే ఆ స్థానంలో ఓడిపోతానని కేసీఆర్‌కు తెలుస్తుందో అప్పుడు స్థానాలు మారుస్తాడని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోలింగ్ ముగిసిన తర్వాత విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 9న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తోందన్నారు. కెసిఆర్‌ను కామారెడ్డిలో ఓడ కొట్టినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఓటమి అంచున ఉన్నప్పుడల్లా కేసీఆర్ స్థానాలు మారుస్తాడని గుర్తు చేశారు. ఇక్కడ ఓడ కొట్టడం అభినందనీయం అన్నారు.



మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

వార్త మెయిన్ పేజీలో...

కామారెడ్డిలో స్వల్ప ఉద్రిక్తత

-మొదటిపేజీ తరువాయి

తమ అనుచరులతో కలిసి నిజం సాగర్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ ఎక్స్ రోడ్‌లో ట్రాఫిక్ జామ్ కావడం, అక్కడికి కాంగ్రెస్ నాయకులు చేరుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒకానొక సమయంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటారా అనే వరకు వచ్చింది. దీంతో పోలీసులు భారీగా మోహరించి ఇరువర్గాలను చెదరగొట్టారు. అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓడిపోతామని భయంతో బీఆర్ఎస్ నాయకులు భయపడి తమపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తమకు ప్రజల మద్దతు ఉన్నంత వరకు ఎవరేమి చేయలేరని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కామారెడ్డి విషయాలు తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంపీ బీబీ పాటిల్‌ను కామారెడ్డికి పంపించిగా, నిజాంసాగర్ ఎక్స్ రోడ్ కు చేరుకున్న బీబీ పాటిల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిట్టు వేణుగోపాల్‌ను కలిసివివరాలు తెలుసుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- ఈవీఎంల మొరాయింపు
- వృద్ధులను, వికలాంగులను పోలింగ్ కేంద్రానికి తరలింపు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని 41పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటును గురువారం వినియోగించుకున్నారు. మండలంలోని మొత్తం 36,946 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు, 17188 స్త్రీలు, 19758 ఉన్నారు. మండలంలోని వెంకటపూర్ గ్రామంలో జిల్లా జెడ్పీ ఛైర్మన్ డి. విఠల్ రావు కుటుంబ సభ్యులతో, మాణిక్ బండారు గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తపల్లి గ్రామంలోని బూత్ నేం 179లో ఈవియం ఆలస్యంగా ప్రారంభమైంది. సాయిలు అనే యువకున్ని చేతులపై ఎతుక వెళ్లి ఓటు సిబ్బంది వేయించారు. వల్లభ పూర్ గ్రామంలోని 182 బూత్ లో అరగంట ఈవియం మొరాయించింది. సంఘటనను మండల ఎంపీడీఓ మండల ఎన్నిక అధికారి క్రాంతి సందర్శించారు. ఓటర్లు ఈవీయం ప్రారంభమైన తరువాత తమ ఓటును వినియోగించారు. మండల వ్యాప్తంగా ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించారు.

అభ్యర్థుల భవితవ్యం.. ఈవీఎంలో భద్రం

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ప్రజాస్వామ్య పండుగలో పోలింగ్ ఘట్టం ముగిసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ప్రారంభమైంది. నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీలోని బూత్ నంబర్ 20లో ఈవీఎం మొరాయించడంతో రీప్లేస్ చేసి ప్రారంభించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. శంకర్ భవన్ స్కూల్లోని 148 నంబర్ పోలింగ్ బూత్ ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు గంటపాటు బారులు తీరాల్సి వచ్చింది. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఎస్ఎఫ్ఎస్ మోడల్ పోలింగ్ బూత్ లో కూడా 20 నిమిషాల పాటు ఈవీఎంలు మొరాయించారు. మిర్చి కాంపౌండ్‌లోని 93వ బూత్‌లో ఈవీఎం మురాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది.

వేర్వేరు చోట్లకు మారిన కేంద్రాలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు ఓట్లు గల్లంతు కాగా.. మరికొందరివి దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు మారాయి. ఎక్కడికి మారాయో తెలియక పాత పోలింగ్ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చింది. నిజామాబాద్ అర్బన్ నియో ఓజకవర్గంలో ఒక కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉండగా.. నలుగురికి వేర్వేరుగా నాలుగు పోలింగ్ కేంద్రాలు కేటాయించడం గమనార్హం. దీంతో ఓటు వేసి ఇంటికి వచ్చేందుకు అపసోపాలు పడాల్సి వచ్చింది. మరో ఘటనలో ఇంటికి 5 కిలో మీటర్ల దూరంగా పోలింగ్ కేంద్రం కేటాయించడం గమనార్హం. దీంతో పోలింగ్ శాతంపై తీవ్ర ప్రభావం చూపింది.

మందకోడిగా ప్రారంభమై.. పుంజుకున్న పోలింగ్

ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. 11 గంటల వరకు మందకోడిగా సాగింది. 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పుంజుకుంది. తర్వాత నెమ్మదిగా సాగింది. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత.. ఓటు వేసేందుకు ఆసక్తి చూపారు. యువత మునలిముతక ప్రజాస్వామ్య పండుగలో భాగస్వామ్యం అయ్యారు. అయితే ప్రతినియోజక వర్గంలో గత 2018 ఎన్నికల కంటే పోలింగ్ శాతం తగ్గింది. నిజామాబాద్ అర్బన్‌లో మరింత తగ్గడం ఆందోళనకరం.

ఓటు హక్కును వినియోగించుకున్న సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మెండోర

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల.సునీల్ కుమార్‌రెడ్డి ఆయన స్వగ్రామం అయిన సావెల్ గ్రామంలో 68వ పోలింగ్ బూత్‌లో కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకుని కుటుంబ సభ్యులతో కలసి విజయ సంకేతాన్ని సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు వసతులు కల్పించారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులు అమలు చేసిన ఎన్నికల కమిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సావెల్ గ్రామంలో సతీమణి దీప్తితో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన భార్య నీరజారెడ్డి, తమ్ముడు అజయ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్నికల అధికారులను పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.



ప్రశాంతంగా పోలింగ్



నవతెలంగాణ-ముప్కాల్

గురువారం రోజు జరిగిన 2023-అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బాల్కొండ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. ముప్కాల్ మండలంలో మొత్తం 5,768 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 7,270 మహిళలు 8,498 మంది ఓటర్లు ఉన్నారు. ముప్కాల్ మండలకేంద్రంలో ఓటర్లు 5,200 పైచిలుకు ఉంటే 3,995 వేల మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం 76.8శాతం నమోదైంది. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 83శాతం, వేంపల్లిలో 88శాతం, నల్లూర్‌లో 79శాతం, నాగంపేట్‌లో 73.8శాతం, రెంజర్లలో 82.6శాతం వెంచిర్యాల గ్రామంలో 79శాతం ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. మండలం మొత్తంగా చూస్తే దాదాపు 84 శాతం ఓటింగ్ జరిగింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ తమ తమ ఓటుహక్కు కుటుంబసమేతంగా వచ్చి వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు..

బాల్కొండ: హైదరాబాదులో ఉన్నత చదువులు చదువుతూ గురువారం బాల్కొండ మండల కేంద్రంలో మొదటిసారిగా యువతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు వేయడానికి వచ్చిన వికలాంగులకు బాల్కొండ గ్రామపంచాయతీ అధికారులు వీల్ చైర్ సమకూర్చి సహాయం చేశారు.

కిసాన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్ ఓటు వేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- మండలంలో 80శాతం పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ప్రశాంత్ రెడ్డి, సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో కలిపి 80శాతం పోలింగ్ నమోదయ్యింది. మండలంలో మొత్తం 33389 మంది ఓటర్లు ఉండగా 26,632 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 15,632 మంది మహిళా ఓటర్లు, 11వేల మంది పురుషులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కమ్మర్ పల్లి, ఉప్లూర్ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఆయా కేంద్రాలలో పోలింగ్ జరిగిన సరళిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ఉండడంతో పోలింగ్ సిబ్బందితోపాటు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

81 శాతం పోలింగ్

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలో 81 శాతం ఓటింగ్ పోల్ అయినట్లు మండల అధికారులు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుండి 5 గంటల వరకు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఓటర్స్ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మండలం తిమ్మాపూర్ లో ఈవీఎం సతాయించడంతో మరమ్మతులు నిర్వహించి ఓటింగ్ కొనసాగేలా చేశారు. మండల కేంద్రంలోని ఓటింగ్ కేంద్రాలను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ రెడ్డి పరిశీలించి ఓటింగ్ వివరాలను తెలుసుకున్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

- 71 శాతం పోలింగ్ నమోదు
- బాబాపూర్ గ్రామం లో మొరాయించిన ఈవీఎం
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ప్రశాంత్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-భీంగల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రశాంతంగా జరిగింది. బాల్కొండ నియోజకవర్గంలో 71 శాతం పోలింగ్ నమోదు అయినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ చిత్ర తెలిపారు మండలంలోని పల్లికొండ గ్రామంలో బూత్ నెంబర్ 194 లో ఓటర్ స్లిప్‌లు అయిపోవడంతో పోలింగ్ ఆలస్యమైంది. ఓటు హక్కును వినియోగించుకుందుకు ప్రజలు ఉదయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. బాబా పూర్ గ్రామంలో ఉదయం ఈవీఎం మొరాయించగ వెంటనే సిబ్బంది సరి చేయడంతో యధావిధిగా పోలింగ్ కొనసాగింది. అలాగే బడా భీంగల్ గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు స్వల్ప వాగ్వాదం చోటు చేసుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు అలాగే మైక్రో అబ్జర్వర్ ద్వారా వెబ్ కెమెరాలను ఏర్పాటు చేసి అనుక్షణం పర్యవేక్షించారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సందర్శించారు.

ఆర్మూర్: పట్టణంలోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద గురువారం జరిగిన ఎన్నికలలో యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. అభివృద్ధికి పాటుపడే వారికి పట్టం కడతామని ఈ సందర్భంగా వారు అన్నారు.

చౌట్‌పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లిలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామానికి చెందిన రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకోగా, బాల్కొండ నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఓటు వేసిన సురేష్‌రెడ్డి దంపతులు



ఓటు వేసిన అన్నపూర్ణమ్మ కుటుంబసభ్యులు

ఫారెస్ట్ సిబ్బందిపై దాడి

- భూములు దునుతున్నారనే సమాచారంతో వెళ్లిన అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మండలంలోని నక్కల గుట్ట, నడిమి తండాకు చెందిన పలువురు దాడి చేసినట్లు ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ తెలిపారు. గురువారం మంచిప్ప సెక్షన్ సిబంది నక్కల గుట్ట, నడిమి తండాలో అక్రమంగా అటవీ భూములను దున్నుతున్నారనే సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి మానస, బీట్ అధికారులు సునిత, ప్రవీణ్, బేస్ క్యాంప్ వాచర్స్, రవి, సంతోష్, అరమిద్ అడ్డుకోవడానికి వెళ్లగా తండాకు చెందిన పలువురు అధికారులపై కారం, కర్రలతో దాడి చేసినట్లు రేంజ్ అధికారి రవి మోహన్ భట్ వివరించారు. దాడి చేసిన వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని, వారందరిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ దాడి హేయమైన చర్యగా అయన అభివర్ణించారు.

బుస్సాపూర్‌లో ఇంటర్ డ్రీస్టిక్ కబడ్డీ ఛాంపియన్ పోటీలు

నవతెలంగాణ-మెండోర

మెండోరా మండలంలోని బుస్సా పూర్ గ్రామంలో డిసెంబర్ 4,5,6 తేదీల్లో 70వ సీనియర్ బాలికల ఇంటర్ డ్రీస్టిక్ కబడ్డీ ఛాంపియన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కబడ్డీ గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుస్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ కబడ్డీ క్రీడాకారుడు కీశే ఏలేటి సాయిరెడ్డి జ్ఞాపకార్థం మెమోరియల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని అన్నారు. స్పాన్సర్లుగా ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి సంతోష్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొనడానికి రాష్ట్ర కబడ్డీ సెక్రటరీ జగదీష్ యాదవ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ అంద్యాల లింగయ్య హాజరౌతున్నట్లు తెలిపారు.

80శాతం పోలింగ్

నవతెలంగాణ-మెండోర



తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండ లంలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఈవీఎ ం మొరాయించడంతో సాయంత్రం 5 గంటలలోపు లైన్‌లో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది.వృద్ధులు , వికలాంగులు సహా అధిక సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మండల వ్యాప్తంగా 80 శాతం పోలింగ్

మండల వ్యాప్తంగా 20272 ఓటర్లు ఉండగా 16237 ఓట్లు నమోదు అయ్యి 80 శాతం ఓట్లు నమోదు అయ్యాయి.

నివారణ ఒక్కటే మార్గం

- నేడు వరల్డ్ ఎయిడ్స్ డే
- అవగాహన అంతంతమాత్రమే

నవతెలంగాణ-ఆర్మూర్

ఎయిడ్స్‌కు మందు లేదు. నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్‌పై జరిగే అవగాహన కార్యక్రమాల్లో ముందుగా వినిపించే మాట ఇదే.. ప్రపంచాన్ని వణికించే వ్యాధుల్లో ఎయిడ్స్‌ది అగ్రస్థానం. నివారణ తప్ప నిర్మూలన లేని వ్యాధి ఇది. ఈ వ్యాధిపై అవగాహన కోసం డిసెంబర్ ఒకటి నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఎయిడ్స్ కట్టడిపై అవగాహన కల్పించడంపై ప్రత్యేక కథనం..

గ్రామాలు, పట్టణాలు...


శారీరకంగా దృఢమైనప్పటికీ విచ్చలవిడితనం పట్టింపు లేని తనం మూలంగా జరిగే శృంగార కార్యకలాపాలతో ప్రాణాంతకమైన మహమ్మారి కోరల్లో చిక్కుకొని విలవిలలాడమే పులి రాజాకు ఎయిడ్స్ వస్తుందా?.. అన్న ప్రకటనలోని సారాంశం ప్రజల్లో విస్తృతమైన ప్రచారానికి వినూత్నమైన ప్రకటన కాసింత దోహదం చేసింది. సరిగ్గా దశబ్దంన్నర క్రితం ప్రపంచాన్ని హెచ్ఐవి వనికించింది. ప్రజల్లో అవగాహన లేమితో ఎయిడ్స్ వ్యాధి విపరీతంగా వ్యాప్తి చెందింది. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా పాకిపోయిన కేసుల పరంపర ప్రస్తుతం క్రమంగా తగ్గుముఖం పడుతున్నది. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంలా జరిగిన పోరాటంతో సంక్రమణ రేటు అదుపులోకి వచ్చింది. డబుల్ డిజిట్ పాజిటివ్ రేటు నుంచి అర శాతానికి పడిపోయింది..

ఇలా వ్యాప్తి.....

ఒకరి కన్నా ఎక్కువ మందితో శృంగారంతో హెచ్ఐవి సోకుతుంది .రక్త మార్పిడి తల్లి పాల ద్వారా బిడ్డకు, కలుషిత చిరంజీలతో ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. మొదట ఈ వ్యాధిని ప్రాణాంతకమైనదిగా పరిగణించేవారు. కానీ శక్తివంతమైన ఏఆర్‌టీ మందులు ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసే మందులు లభ్యమవుతుండడంతో ఊరట లభిస్తుంది. మధుమేహం, రక్తపోటు లాంటి వ్యాధుల మాదిరిగానే ఎయిడ్స్ కూడా దీర్ఘకాలికంగా నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్ఐవి (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ)వైరస్ వల్ల వస్తుంది. హెచ్ఐవి ఉన్న వాళ్ళందరికీ ఎయిడ్స్ ఉన్నట్లు కాదు. శరీరం లోపల హెచ్ఐవి ఉన్న కూడా కొన్ని సంవత్సరాల పాటు ఆరోగ్యంగానే కనిపిస్తారు. ఎప్పుడైతే ఆరోగ్యం క్షీనిస్తుందో అప్పుడు వారికి ఎయిడ్స్ వచ్చినట్లుగా పరిగణిస్తారు. ఒక వ్యక్తి శరీరంలో హెచ్ఐవి ఉంటే ఆయనకు హెచ్ఐవి పాజిటివ్ అని సంబోధిస్తారు.

లక్షణాలు...

సాధారణంగా ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత కొన్ని నెలల వరకు పరీక్షల ద్వారా తెలుసుకోవడం సాధ్యం కాదు. జ్వరం, నోటిపూత, చర్మవ్యాధులు,



నీరసం,
నీళ్ల విరోచనాలు,
ఆకలి తగ్గిపోవడం, అలసట 10 శాతం బరువు కోల్పోవడం గ్రంథుల వాపు హెచ్ఐవి వ్యాధి ప్రాథమిక లక్షణాలు.

బిడ్డలకు సోకకుండా..

సాధారణంగా ఎయిడ్స్ వ్యాధి తల్లి గర్భం నుంచి బిడ్డలకు త్వరగా సోకుతుంది. ఇలాంటి ఘటనలో అప్పుడే పుట్టిన అభం శుభం తెలియని పిల్లలకు సురక్షితమైన జీవితాన్ని అందించేందుకు వైద్య అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. తల్లిదండ్రుల అవగాహన లేమితో జరిగిన నష్టాన్ని నివారించేందుకు ఆధునాతన వైద్య విధానాన్ని అవలంబిస్తున్నారు .హెచ్ఐవి సోకిన తల్లికి నిరోధక శక్తిని పెంపొందించేలా కడుపులోని బిడ్డకు వైరస్ అంతగా ప్రభావం చూపకుండా నివారిస్తున్నారు. ప్రసవ అనంతర కాలంలోనూ శిశువును రెండేళ్లపాటు కంటికి రెప్పలా చూసుకుంటూ ఎయిడ్స్ మహమ్మారి నుంచి దూరం చేస్తున్నారు..


ఉమ్మడి జిల్లాల్లో....

ఉమ్మడి జిల్లాల్లో ఎయిడ్స్ సోకిన తల్లి నుంచి శిశువుకు హెచ్ఐవి ద్వారా నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది. నిజామాబాద్‌లో 3284, కామారెడ్డిలో 3230 జిల్లాల్లో హెచ్ఐవి రోగులు ఉన్నట్లు వైద్య అధికారులు తెలిపారు.

అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలి..

ఎయిడ్స్ నియంత్రణ కోసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పనిచేస్తుంది. వ్యాధి నివారణకు అన్ని మండలాల్లో అవగాహన కోసం కౌన్సిలింగ్ కాండోమ్ వాడకంపై అవగాహన, కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలి. జూనియర్, డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఏర్పాటు, ఉన్నత పాఠశాలలో కౌమార విద్య కార్యక్రమాలు, మండల స్థాయి హెూర్డింగ్స్ ద్వారా అవగాహన కల్పించడం పట్ల వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యావేత్తలు అంటున్నారు.

అన్ని తామై..



ప్రస్తుతం హెచ్ఐవి మహమ్మారి నుండి ఉమ్మడి జిల్లా బయటపడింది. కోవిడ్ అంశాలతో రోగుల వద్దకు కుటుంబీకులు వెళ్లలేని పరిస్థితిలో వైద్యుల సేవలు వెలకట్టలేనివి. ఎంతోమంది బాధితులకు తాము అండగా ఉన్నామని మనోధైర్యం నింపాము. రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు శ్రమించిన వైద్యులు ఎందరో ఉన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి వ్యాయామం యోగ క్రమం తప్పకుండా చేయాలి.

వెంకట్ గౌడ్, వైద్యులు, రిషిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్మూర్

జబ్బు లక్షణాలు, అలవాట్లు దాచుకోవద్దు



ఏ జబ్బు అయినా సరే డాక్టర్లతో మాట్లాడేటప్పుడు మనసు విప్పి వివరించాలి. జబ్బు లక్షణాలు అలవాట్లు భయాలు ఆందోళనలు దాచుకోవద్దు. ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి. హెచ్ఐవిపై ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఒకరి బట్టలు ఇంకొకరు వేసుకోవడం వల్ల టవల్స్ వాడడం వల్ల హెచ్ఐవి రాదు.

చంద్ర శేఖర్ రెడ్డి, ఆశ మల్టీ స్పెషల్ హాస్పిటల్, పెర్కిట్

అభివృద్ధా..? సానుభూతా..? కొత్తదనమా..?

- ఏదీ కలిసి వస్తుంది
- 3న తేలనున్న భవితవ్యం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని మొత్తం ఏడు మండలాలు నిజామాబాద్, మోపాల్, ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాల్లో సుమారుగా నెలరోజుల నుండి ప్రధానంగా మూడు పార్టీల మధ్య ప్రచారం హెూరాహెూరీగా జరిగింది. సభలు, సమావేశాలు, ర్యాలీలు ఈ విధంగా ప్రధాన పార్టీల హామీలు, అభ్యర్థుల హామీలతో ప్రచారం ముగిసింది. ఈ ఏడు మండలాల ప్రజలు 293 పోలింగ్ కేంద్రాల్లో 2,53,233 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొని అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయించబోతున్నారు. మూడో తారీఖున గెలిచేది ఎవరు.. ఓడేది ఎవరు అనేది తేలుతుంది. రెండుసార్లు రూరల్ నియోజకవర్గం బాజిరెడ్డి అభివృద్ధిని నమ్ముకొని హ్యాట్రిక్ గెలబోతున్నాడా లేదా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉండి బాజిరెడ్డికి భూపతి రెడ్డికి పడక భూపతిరెడ్డి పార్టీకి రాజీనామాచేసి రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయి సానుభూతి గెలవబోతుందా లేదా 20 సంవత్సరాల నుండి విద్యార్థి సంఘాలలో చురుకుగా పాల్గొని జడ్పిటిసిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు అనుభవించిన కమలం పార్టీ నుండి నూతన అభ్యర్థిగా పోటీ చేయబోతున్న దినేష్ కులచారి గెలవ బోతున్నారా అనే ఆసక్తికరమైన, ఉత్కంఠ భరతమైన ఫలితాలు ఆదివారం తెలియనున్నాయి.

మొరాయించిన ఈవీఎంలు

- పడిగాపులు కాసిన ఓటర్లు
- ఉదయం మందకొడిగా పోలింగ్

నవతెలంగాణ-నందిపేట్/మెండోరా

మండల కేంద్రంలో 167 పోలింగ్ బూత్ లో ఈవీఎం మొరాయించడంతో గంటన్నర తర్వాత పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ఈవీఎం మొరాయించడంతో ఆలస్యంగా మొదలైంది. మిగితా గ్రామాల్లో ఉదయమే పోలింగ్ ప్రారంభం అయ్యింది. ఓటర్లు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. ఉదయం మందకొడిగా కొనసాగిన మధ్యాహ్నం తరువాత పోలింగ్ శాతం ఆయా గ్రామాల్లో పెరిగింది.

మెండోర : మండలంలోని సావెల్ గ్రామంలో పోలింగ్ కేంద్రం లో 68వ నంబర్ బూత్ లో సిబ్బంది ఓటర్లకు సర్ది చెప్పడంతో శాంతించారు



మెండోర : ఈవీఎం పనిచేయకపోవడంతో పడిగాపులు కాస్తున్న ఓటర్లు

ఈవీఎం మొరాయించింది. దీనితో పోలింగ్ బూత్ పిఓ అధికారి తహసీల్దారుకు సమాచారం అందించారు. ఈమేరకు రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు. రిటర్నింగ్ అధికారి వద్ద ఉన్న ఎక్ట్రా ఈవియంను అమర్చి ఈవియం సరిగా పని చేస్తుందో లేదో అని పరీక్షించి తిరిగి ఎన్నికల ప్రక్రియ చేపట్టారు.

గంటన్నర పాటు ఓటర్లు పడిగాపులు కాశారు. ఎన్నికల ప్రక్రియ చర్యలు ఆలస్యం అవ్వడంతో ఓటర్లు ఎంత సమయం వేచి చూడాలి అని ఉద్రేకానికి గురయ్యారు. స్థానిక పోలింగ్ బూత్

ప్రశాంతంగా పోలింగ్

- ఊపిరి పీల్చుకున్న అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

శాసనసభ ఎన్నికలలో కీలక ఘట్టమైన పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల సిబ్బంది సామాగ్రితో కేంద్రాలకు చేరుకొని ఉదయం ఏడు గంటల నుండి ఓటర్లు బారులు తీరినారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి హై స్కూల్ లో 37 వ బూత్ లో ఓటు ఆ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఆయన సతీమణి రజిత రెడ్డి, సోదరుడు రాజేశ్వర్ రెడ్డి, తల్లిదండ్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారిగా జీవన్ రెడ్డి కుమార్తెలు అనౌశిక రెడ్డి. అనన్య రెడ్డి లు ఓటు వేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి భార్య అనన్య రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మండలంలోని అంకాపూర్ గ్రామంలో బిజెపి అభ్యర్థి


ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి

పైడి రాకేష్ రెడ్డి భార్య రేవతి రెడ్డి, కుమార్తె సుచరిత రెడ్డి కుటుంబ సభ్యులు ఓటు హక్కును గ్రామ పంచాయితీలో వినియోగించుకున్నారు.

నియోజకవర్గంలోని 111 పోలింగ్ కేంద్రాలు, 217 పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు ఏడు గంటల నుండి బారులు తీరారు. ఆలూర్ మండలంలోని దేగాం గ్రామంలో 250 ఓట్లు ఉన్నప్పటికీ రెండే పోలింగ్ బూత్‌లు ఉండడంతో సాయంత్రం తీవ్ర ఆందోళన, సందిగ్ధంతో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో వృద్ధ మహిళలకు వీల్ చైర సహాయంతో ఓటును వేయించినారు . జిల్లా కేంద్రం నుండి మాక్లూర్ మండలంలోని రామచంద్ర పల్లి గ్రామానికి సంవత్సరం లోపు పాపతో వచ్చి మహిళ ఓటు హక్కును వినియోగించుకుంది. 68.34 శాతం పోలింగ్ నమోదు అయినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.


ఓటు వేసిన యువత

ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు

నవతెలంగాణ-ధర్పల్లి

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా, ఈవియం ల ఇబ్బంది లేకుండా సజావుగా సాగడంతో ఎన్నిక నిర్వాహణ అధికారులకు ఇబ్బందులు తప్పాయి. ఉదయం నుండి అయాగ్రామాల్లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతూ బారులు తీరారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఎన్నికల సమయం ముగిసేసమయానికి 72.67 ఓట్లు పోలయినట్లు అధికారులు వెల్లడించారు. మధ్యసమయంలో రూరల్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మండలకేంద్రంలో పోలింగ్ సరలిని పర్యవేక్షించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధికి మూడవసారి పట్టం కట్టానున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు తమ వైపే ఉన్నారని రూరల్లో భారీ మెజారిటీతో గెలువబోతున్నామని అన్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ, పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బాజిరెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మొదటి సారి వేదాంత్ భరద్వాజ్ ఓటు హక్కును వినియోగించు కున్నాడు. తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ భరద్వాజ్ కుమారుడైన వేదాంత్ భరద్వాజ్ మొదటిసారి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా ఆనందం కలిగిందని తెలిపారు. నిజాయితీ గల అభ్యర్థిని తన అమూల్యమైన ఓటును వేసి గెలిపించుకుంటున్నానని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

బాజిరెడ్డి గోవర్ధన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి కుటుంబ సమేతంగా రావుట్ల గ్రామానికి తరలివెళ్లారు.



ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి, వారి కుటుం బ సభ్యులు గూపన్ పల్లి గ్రామంలో వారి ఓటు వేశారు. బీఆర్ఎస్ నిజామా బాద్ మండల అధ్యక్షుడు మధుకర రావు కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు వేసిన పలువురు ప్రముఖులు

- పలుచోట్ల
  మొరాయించిన ఈవీఎంలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మెపాల్

మండలంలో గురువారం ఉదయం ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలలోపు ప్రశాంతంగా ముగియగా, ఉదయం ఘన్‌పూర్‌లో 10 నిమిషాలు, కమాలాపూర్ గ్రామంలో 20 నిమిషాలపాటు ఓటింగ్ అలస్యంగా ప్రారంభం అయ్యింది. ఈవీఎంలు మొరాయించటంతో పోలింగ్ మందకొడిగా ప్రారంభమై పుంజుకుంది. ఘన్‌పూర్, కమాలాపూర్ గ్రామాల్లో డీఎల్పీఓ నాగరాజు సందర్శించి ఈవీయంను తిరిగి సెట్ చేశారు. మండలంలోని సుద్దపల్లి గ్రామంలో వికలాంగుల కోసం ఓటు వేసేందుకు ప్రత్యేక బూత్‌ను ఏర్పాటు చేశారు. ధర్మారం(బి) గ్రామంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు దంపతులు, రాంపూర్‌లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ దంపతులు, నిజామాబాద్ రూరల్ బీజెపి అభ్యర్థి కులచారి


ఓటు వేసిన మండవ వెంకటేశ్వర్‌రావు దంపతులు

దినేష్ కూమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నగేశ్ రెడ్డితోపాటు ఆయా జిల్లాల, రాష్ట్ర నాయకులు తమ ఓటుహక్కును వినియోగించుకుని పోలింగ్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి గొడవలు కాకుండా పోలీసులు చెదరగొట్టారు. సుద్దులం గ్రామంలో బీఎస్ఎఫ్ డీఎస్పీ నితీష్ కుమార్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పలు గ్రామాల్లో నూతనంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో యువతకోసం ఓటింగ్ పెంచేందుకు ప్రత్యేక పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. బర్దిపూర్‌లో వృద్ధులకు ప్రత్యేక వీల్ చైర్ సహాయంతో ఓటు వేశారు. 5 గంటలలోపు పోలింగ్ బూత్‌లో ఉన్న వారికి రాత్రి ఎంత సమయం అయిన ఓటు వేసే అవకాశం కల్పించారు. పోలింగ్ నిర్వహణను శాంతి భద్రత పర్యవేక్షణలో ఏసీపీ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ కృష్ణ, ఎస్సై మహేష్ పర్యవేక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పలు పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాజేందర్ సందర్శించారు. పలు పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, బిజెపి అభ్యర్థి కులచారి దినేష్ కూమార్ లు పలు కేంద్రాలను సందర్శించారు.

మోపాల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఓటింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని ఓటర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. అలాగే దాదాపు మోపాల్ మండలం అంతా కలిపి 65శాతం పైబడి ఓటింగ్ నమోదైనట్టు వెల్లడించారు.





మోపాల్‌లో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న ఓటర్లు



ఓటు హక్కుని వినియోగించుకున్న బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్‌గుప్త నిజామాబాద్ నగరం లోని గంగస్థాన్ ఎస్ఆర్ డిజిటల్ స్కూల్‌లో గురువారం ఓటు వేశారు.

మాతృమూర్తి బిగాల సువర్ణ, సతీమణి లత బిగాల, సోదరుడు మహేష్ బిగాల, కూతురు రిధి బిగాల ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.


ఓటు వేసిన మేయర్ నీతు కిరణ్


డిచ్‌పల్లిలో..

ఓటేసిన పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.ప్రతిమ రాజ్ కుటుంబ సమేతంగా జిల్లాలోని నలంద ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఓటు హక్కును వినియోగించుకుకోవాలని తెలిపారు.

నిజామా బాద్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించు కున్నారు.


ఓటేసిన నూర్జహాన్, కుటుంబీకులు


ఓటేసిన ప్రతిమారాజ్



గాంధారి ఉన్నత పాఠశాలలో ఓటు వేయడానికి క్యూలో నిలబడిన ఓటర్లు




ఓటు వేయడానికి వెళ్తున్న దివ్యంగురాలు



ఓటు వేయడానికి వెళ్తున్న వృద్ధుడు

పోలింగ్ డే..



ఓటు వేయడానికి వెలుతున్న వృద్ధురాలు



పిట్లంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్





ఓటు వేయడానికి వెళ్తున్న దివ్యాంగుడు



ఓటు వేయడానికి వెలుతున్న దివ్యంగురాలు





బిచ్కుందలో తొలిఓటుహక్కు వినియోగించుకున్న నేహా, నవ్య



ఓటు హక్కును వినియోగించుకున్న యూట్యూబర్ సావిత్రి దంపతులు



తల్లితో ఓటు వేయించడానికి రిక్షలో తీసుకువెళ్తున్న కొడుకు



ముప్కాల్:కొత్తపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న యువత



ఓటు వేయడానికి వెళ్తున్న దివ్యాంగురాలు



కామారెడ్డిలో ఓటు హక్కును వినియోగించుకున్న హిజ్రాలు



పోలింగ్ కేంద్రాంలో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు

పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు ప్రశాంతం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలంలో అసెంబ్లీ ఎన్నికలు పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో ఎడపల్లి ఎస్సై విక్రం పోలీస్ పద్ధతి సిబ్బందిని ఏర్పాటు చేసి ఆయన సైతం పర్యవేక్షణ చేపట్టారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఎన్నికలు ఓటింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశాంతంగా కొనసాగాయి. పోలీస్ ఉన్నతాధికారులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణ నిర్వహించారు. ఓటర్లు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. సాయంత్రం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటింగ్ మందకోడిగా కొనసాగింది. ప్రజాప్రతినిధులు అధికారులు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

డోంగ్లిని సందర్శించిన హనుమంత్‌షిండే

- పోలింగ్ పట్ల నాయకులతో, కార్యకర్తలతో మాట్లాడి ఆరా తీసిన ఎమ్మెల్యే



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-మద్నూర్

నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, తాజా మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే గురువారం ఎన్నికల పోలింగ్ తీరుపై మండల నాయకులతో, కార్యకర్తలతో మాట్లాడి ఆరా తీశారు. ఈ మండలంలో మన పార్టీ ఎలా ఉంది? మెజార్టీ సాధిస్తామా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శశాంక్ పాటిల్, జనరల్ సెక్రెటరీ ఆనంద్ పాటిల్, డోంగ్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులో గల మద్నూర్ మండలం సలాబత్పూర్ ఆంజనేయస్వామిఇన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంత్ షిండే గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

- బారులు తీరిన ఓటర్లు
- సత్ఫలితాలు ఇచ్చిన ఓటరు అవగాహన కార్యక్రమాలు
- ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి
- కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ స్థితిగతులను పర్యవేక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర శాసనసభ-2023 ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఆరు నియోజకవర్గాల పరిధిలో 1549 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిపిన అనంతరం అన్ని చోట్ల ఈ.సీ నిర్దేశించిన మేరకు ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం అంతకంతకూ ఊపందుకుంది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఉదయం నుండే పోలింగ్ కేంద్రాలకు తరలివస్తూ ఓటు వేసిన జిల్లాలోని ఓటర్లందరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

మొరాయించిన ఈవీఎం..

ఆలస్యంగా పోలింగ్

- ఓటర్లపై పోలీసుల లాఠీచార్జ్

నవతెలంగాణ-భిక్కనూర్

కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండలంలో కొన్నిచోట్ల ప్రశాంతంగా ఓటింగ్ జరిగినా.. మరి కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా మొదలైంది. మండలంలో ఇసన్నపల్లి గ్రామంలో ఓటర్లు, నాయకులు ఒకే చోట గుమిగూడడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జీ చేసినట్లు ఓటర్లు తెలిపారు.

కామారెడ్డి, ర్యాగట్లపల్లి, జంగంపల్లి ఇతర ప్రాంతాలకు చెందిన ఓటర్లు భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కు రావడంతో ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు. ఓటు వేయడానికి వచ్చిన వారు గుర్తింపు పొందిన కార్డులను తీసుకువస్తే పంపిణీ చేసిన స్లిప్పులు తీసుకొస్తేనే ఓటు వేయొచ్చని ఓటర్లకు తెలపడంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ఎన్నికల సిబ్బంది గుర్తింపు పొందిన కార్డు ద్వారా ఓటర్ కార్డును పరిశీలించడం లేదని ఓటర్లు తెలిపారు. పెద్ద మల్లారెడ్డి గ్రామంలో కొన్ని ఓట్లు గల్లంతయ్యాయని ఆరోపించారు. భిక్కనూరు పట్టణ కేంద్రంలో కొందరు ఓటర్లు తమకు ఎవరూ డబ్బులు ఇవ్వలేదని తాము ఎవరికీ ఓటు వేయబోమని తెగేసి చెప్పేశారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో అక్కడక్కడా ఇబ్బందులు ఎదురైనా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



కొనసాగుతున్న పోలింగ్

డబ్బులు ఇస్తలేరని ఓటర్ల లొల్లి

నవతెలంగాణ-భిక్కనూర్

డబ్బులు ఇస్తలేరని రాత్రిపూట ప్రధాన పార్టీ నాయకుల ఇంటి ముందు ఓటర్లు గొడవకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి భిక్కనూరు పట్టణంతో పాటు సిద్ధ రామేశ్వరనగర్, జంగంపల్లి, పెద్దమల్లారెడ్డి ఇతర గ్రామాలలో పార్టీ నాయకులు ఓటర్లకు పంచాల్సిన డబ్బులు ఇవ్వడం లేదని బుధవారం రాత్రి నాయకుల ఇంటి వద్దకు వెళ్లి తమ డబ్బులు తమకు ఇవ్వాలని, ప్రచారం సమయంలో రోజు వచ్చి ఓటు వేయాలని అడిగిన నాయకులు డబ్బుల పంపిణీ విషయంలో ఎందుకు పక్షపాతం చూపిస్తున్నారని నిలదీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు గొడవ స్థలానికి చేరుకొని ఓటర్లను వెళ్లిపోవాలని తెలిపారు. కాగా ప్రధాన పార్టీ నాయకులు వారికి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే డబ్బులు పంచి మిగతా వారికి డబ్బులు ఇవ్వకుండా నొక్కేసినట్లు, కొంతమందికి డబ్బులు ఇచ్చి మిగిలిన డబ్బులు తమ వద్ద ఉంచుకొని అందరికీ పంపిణీ చేసినట్లు ప్రచారం చేయడంతో డబ్బులు ఇవ్వకున్నా ఇచ్చినట్లు ఏ విధంగా ప్రచారం చేస్తారని పార్టీ నాయకులను నిలదీశారు. అర్ధరాత్రి వరకు జరిగిన గొడవ అక్కడక్కడ గురువారం తెల్లవారుజామున కూడా జరిగింది.



ఆందోళన చేస్తున్న ఓటర్లు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి

నవతెలంగాణ-పిట్లం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాన్ని జుక్కల్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి (జిల్లా జాయింట్ కలెక్టర్) మనుచౌదరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా క్రమ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటర్లకు సహకరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



సూచనలు చేస్తున్న అధికారి మనుచౌదరి

మోడల్ పోలింగ్‌స్టేషన్ పరిశీలన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్


మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని ఎన్నికల అధికారి మనుచౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగాలన్న ఉద్దేశ్యంతో ప్రతి మండల కేంద్రంలో మోడలింగ్ పోలింగ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. యువత ఎన్నికలో ఓటు వేయకుండా ఉన్న వారికి ఎన్నికలు ఇలాంటి వాతావరణంలో ఉంటాయని తెలపడానికే మోడలింగ్ పోలింగ్‌ను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో అధికారులకు సూచించారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు







ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్పీ సింధు శర్మ, బీఎల్‌పీ అభ్యర్థి సిద్దిరాములు, బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో కలెక్టర్, ఎస్పీతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గంజ్ మార్కెట్ విశ్రాంతి భవనంలో బీఎల్ఎఫ్, బలపరిచిన బీఎల్‌పీ పార్టీ కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాద సిద్దిరాములు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వడ్డెర కాలనీలో తన ఓటు హక్కును బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ భవనంలో తన ఓటు హక్కును జిల్లా ఎస్పీ సింధు శర్మ తమ ఓటు హక్కును వినియోగించుకోగా.. హిజ్రాలు సైతం ఓటు వేశారు.

జుక్కల్‌లో ప్రశాంతంగా పోలింగ్

- ఓటర్లకు తప్పని తిప్పలు
- ఓటు వేసేందుకు ఉత్సాహం చూపిన నూతన ఓటర్లు

నవతెలంగాణ-విలేకరుల బృందం

జుక్కల్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

బిచ్కుంద: బిచ్కుంద మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ కొనసాగింది. మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వద్ద రైలింగ్ ఏర్పాటు చేసినప్పటికీ పక్కన గ్రిల్స్ ఏర్పాటు చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది. వృద్ధులు వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వచ్చినప్పుడు వీల్ చైర్లు ఉన్నప్పటికీ సిబ్బంది లేకపోవడంతో కుటుంబ సభ్యులే వీల్ చైర్‌పై కూర్చోబెట్టుకొని తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలో పోలింగ్ బూత్‌లో బిజెపి అభ్యర్థి అరుణతార ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి హనుమంత్ షిండే మండలంలోని గ్రామాలు తిరుగుతూ ఓటర్ సరలిని పరిశీలించారు. శాంతపూర్ గ్రామంలో ఆటోలు పెట్టకపోవడంతో ఓటు వేయడానికి వచ్చిన కండ్లు కనపడని వృద్ధురాలికి తోడుగా మనుమడు చేయి పట్టుకొని కిలోమీటర్ దూరం నడుచుకుంటూ వెళ్లడం కనిపించింది. వృద్ధులు కిలోమీటర్ దూరం నడుచుకుంటూ వెళ్లిన పరిస్థితి నెలకొంది.



బిచ్కుంద : ఓటు వేస్తున్న బీజేపీ అభ్యర్థి అరుణతార

ఓట్లు గల్లంతపై ఆవేదన..

గత సంవత్సరం ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ఈ సారి ఓటరు జాబితాలో కొందరి పేర్లు గల్లంతు కావడంతో తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 10 నుంచి 15 మంది ఓటర్ల పేర్లు గల్లంతు కావడంతో బూత్ లెవల్ అధికారులకు విన్నవించినా అక్కడ సరైన సమాధానం చెప్పే అధికారులు లేకపోవడంతో ఓట్లు గల్లంతైన వారు ఆవేదన చెందుతూ ఓటు వేయకుండానే వెనితిరిగారు.

నూతన ఉత్సాహం..

నూతనంగా వచ్చిన ఓటును సద్వినియోగం చేసుకోవడానికి యువత ఉత్సాహంగా మొదటిసారిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం నుండే పోలింగ్ బూతులకు బారులు తీరి యువ ఓటర్లు ఓటు వేశారు. మండల కేంద్రానికి చెందిన కవలలు నవీత, వనిత మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకొని వేలుకు అధికారులు అద్దిన సిరా చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

మద్నూర్: కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో సాయంత్రం ఐదు గంటల లోపు 70.21శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి ఐఏఎస్ తెలిపారు. కొన్ని కేంద్రాల్లో జనాలు ఓటింగ్ కోసం క్యూలో ఉన్నారని మరి కొంత శాతం పెరగవచ్చునని పేర్కొన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు.

డోంగ్లి మండలంలోని ఇల్లేగావ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండే భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని సర్పంచ్, ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు చాంద్ పటేల్ తెలిపారు.

పోలింగ్ ప్రక్రియ పరిశీలన..

మద్నూర్ మండల కేంద్రంలో గల ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ ప్రక్రియను ఆర్ఓ ఆఫీస్‌లో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు చిపాంగ్ అర్తుర్ వర్చుయో, జుక్కల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎం. మనుచౌదరి ఐఏఎస్ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యక్ష వీడియో చిత్రీకరణను పరిశీలించారు.

బారులు తీరిన ఓటర్లు..

మండలంలోని గ్రామంలో ఓటర్లు బారులు తీరుతూ కన్పించారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఓటేసెందుకు తిరిగి గ్రామాలకు వచ్చారు. బస్సులలో, ప్రయివేట్ వాహనాలలో గ్రామాలకు తిరిగి రావడంతో పండుగ వాతావరణంగా మారింది. పండుగ పూట కలిసేవారు ప్రస్తుతం ఓట్ల పండుగకు రావడంతో సందడి నెలకొంది. ఇంకొంతమంది ఓటేసి తిరిగు ప్రయాణం అయ్యారు. మండలంలో ఓట్లు ప్రశాంతంగా జరగడంతో పోలీసుశాఖ ఉత్సహంగా ఉన్నారు. భారీగా కేంద్ర, రాష్ట్ర బలగాలు బందోబస్తు నిర్వహించాయి.

ఓటు హక్కు వినియోగించుకున్న జుక్కల్ ఎంపిపి..

జుక్కల్ మండల పరిషత్ అధ్యక్షురాలు సుర్నార్ యశోదా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఓటు వేసేందుకు మహిళలకు కేటాయించిన క్యూలైన్‌లో నిల్చోని ఓటు హక్కు వేసేందుకు రావడంతో సంతోషంగా ఉందని తెలిపారు.



చిన్న పల్లిని ఎత్తుకొని వచ్చి ఓటు వేసిన మహిళ

జుక్కల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ అర్హులైన వారు ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు.

చిన్న పిల్లలను ఎత్తుకుని..

మండలంలోని పోలింగ్ బూత్‌లకు మహిళలు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీగా తరలివచ్చారు. దోస్పల్లి గ్రామ పోలింగ్ బూత్‌లో ఓ మహిళ చంటిపాపను ఎత్తుకుని ఓటేసేందుకు వచ్చింది. జుక్కల్ మండలంలోని మహిళలు, యువకులు ఓటేసేందుకు ఉత్సాహం చూపిం చారు.



ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే..

జుక్కల్: మండలంలోని డోన్గాం స్వగ్రా మంలో బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఎమ్మెలే హన్మంత్ షిండే కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఓటు హక్కును ప్రతి ఎన్నికలలో వినియోగించుకుంటున్నానని, కుటుంబంతో స్వగ్రా మానికి రావడం సంతోషంగా ఉందన్నారు.



ఓటు వేసిన ఎంపీ బీబీ పాటిల్, ఎంపీపీ..

మద్నూర్: మద్నూర్ ఉమ్మడి మండలం లోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలం సిర్పూర్ సొంత గ్రామంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, మద్నూర్ ఉమ్మడి మండలం ఎంపీపీ వాగ్మారే లక్ష్మీబాయి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి కూడా అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ రాబోతుందని తెలిపారు. నియోజకవర్గం ప్రజ లు అభివృద్ధిని చూసి హనుమంత్ షిండేను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కామారెడ్డిలో 67.94 శాతం పోలింగ్

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి: కామారెడ్డి నియోజకవర్గంలో 67.94 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల వరకు 11.09 శాతం, ఉదయం 11 గంటల వరకు 26.02, మధ్యాహ్నం ఒంటిగంటకు 34.52, మధ్యాహ్నం మూడు గంటలకు 57.16, సాయంత్రం ఐదు గంటల వరకు 68.94శాతం పోలింగ్ నమోదైనట్టు వివరించారు.

పోలింగ్ ప్రశాంతం..

రామారెడ్డి: మండలంలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లో ఎన్నికలు చెదురు మధురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మోషన్‌పూర్‌లో ఈవీఎంలోని కారుగుర్తుపై ఇంకుపడటంతో కాసేపు పోలింగ్ ఆపేసి, కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచుతున్నారని ఆరోపణలతో కాంగ్రెస్ నాయకుని ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు నిలదీశారు. మండల కేంద్రానికి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్‌రావు



రామారెడ్డిలో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడిన ఓటర్లు

రావడంతో కాసేపు ఉధృతి నెలకొనడంతో పోలీసులు లాఠీచార్జి చేయవలసి వచ్చింది. కామారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లో 79.56శాతం, ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లో 77.96శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. వృద్ధులను, వికలాంగులను పోలింగ్ కేంద్రానికి తరలించడానికి వాహనాలను, పోలింగ్ కేంద్రాల లోపలికి తీసుకెళ్లడానికి వీల్‌చైర్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

దోమకొండలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్..

దోమకొండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో, బీబీపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దోమకొండ మండలంలో ఎన్నికల పోలింగ్ నమోదు ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సంజయ్ రావు తెలిపారు. కాగా దోమకొండ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి బావయ్య పరిశీలించారు.





ఓటు వేయడానికి వెళ్తున్న దివ్యంగుడు

బోధన్‌లో పోలింగ్ ప్రశాంతం

- ఓటేయడానికి వచ్చిన అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సీపీ
- బోధన్‌లో సమస్యాత్మక పోలీస్ స్టేషన్లను పరిశీలన

నవతెలంగాణ-బోధన్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బోధన్ నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గల 6 నియోజకవర్గాలలో చెదురు ముదురు ఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. బోధన్ పట్టణంలోని మధుమలంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓ యువకుడు అనుమానస్పదంగా ఓటు వేయడానికి రావడంతో అతనిని పట్టుకొని విచారించారు. అనంతరం ఆ యువకుడికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి అనుమతించి విచారణ కోసం స్థానిక పోలీసులకు అప్పగించారు. అనంతరం శక్కర్‌నగర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ ముగియడంతో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం ఓ మహిళతో ఓటు వేయడానికి వెంట వచ్చిన యువకుడి తీరు



ఓటేయడానికి వచ్చిన అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేస్తున్న సీపీ

అనుమానాస్పదంగా ఉండడంతో అతనిని గమనించి ఆయన వేలిని పరిశీలించారు. వేలికి గల ఇంక్‌ను తుడిచి వేసినట్లు అనుమానం రావడంతో విచారణ కోసం ఆ యువకుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఆచన్‌పల్లిలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో గల పోలింగ్ కేంద్రం సమీపంలో రాజకీయ పార్టీల నాయకులు టెంట్ వేసుకుని కండువాలు ధరించి గుంపులుగా ఉండటంతో పోలీసులు టెంట్ తొలగించి వారిని చెదరగొట్టారు. సాలుర మండలం సాలూరు క్యాంప్ గ్రామంలో గల పోలింగ్ బూత్‌లో గంటసేపు ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం పోలింగ్ సిబ్బంది దాన్ని మరమ్మతులు చేసి పోలింగ్ ప్రారంభించారు. దానితో గంటసేపు పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైందని స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రావు తెలిపారు. బోధన్ మండలం పెంటఖుర్దు గ్రామంలో ఓటర్లు ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి రావడంతో మహిళలు నిలబడే ఓపిక లేక అక్కడే కూర్చుండిపోయారు. పోలీసు సిబ్బంది సరిపడా లేకపోవడంతో ఓటర్ల అల్లరిని అదుపు చేయడంలో ఇబ్బంది పడ్డారు. బోధన్ పట్టణంలోని బీటీనగర్ స్థానిక పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో భారీ సంఖ్యలో ఓటర్లు ఉండడంతో ఈవీఎం యంత్రాలు పోలింగ్ నెమ్మదిగా సాగింది. దాంతో ఓటర్లు రోడ్డుపై వరకు బారులు తీరారు. మహిళలు, బాలింతలు పిల్లలతో ఇబ్బంది పడాల్సి వచ్చింది. కనీసం సరిపడా పోలీస్ సిబ్బంది లేకపోవడంతో ఓటర్లను అదుపు చేయడం ఇబ్బందిగా మారింది.

మొదటిసారి ఓటు హక్కును పొందిన యువత..



రెంజల్: మండల కేంద్రమైన రెంజల్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మొట్టమొదటిసారి తమ ఓటు హక్కు రావడంతో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిలబడి ఆనందం వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలు నిండిన 11 మంది యువకులు మొదటిసారి ఓటు వేయడానికి వెళ్లే ముందు అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించారు.

నీలా గ్రామంలో 144 సెక్షన్..

రెంజల్: మండలంలోని నీలా గ్రామంలో ఇరువర్గాల వారు గూమిగూడడంతో రెంజల్ ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇరు వర్గాలను అక్కడి నుంచి తరిమి వేశారు. ఎన్నికల సమయంలో 144 సెక్షన్ విధించినప్పటికీ, ఇరువర్గాల వారు గుంపులు గుంపులుగా రోడ్లపై నిలబడి ప్రచారం చేస్తూ ఉండడంతో ఆయన పోలీసు బలగాలతో విచ్చేసి అక్కడి నుంచి తరిమివేశారు.



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఓటర్ల చైతన్యం

- చెదురుముదురు ఘటనలు మినహా .. పోలింగ్ ప్రశాంతం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలో గురువారం ఉదయం పోలీసులు లాఠీచార్జ్ నిర్వహించారు. శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలోని పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు స్లిప్పు అందించడానికి ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద జనాలు గుమిగూడి ఉండడంతో ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు లాఠిఛార్జ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ జనాలు గుమ్మిగుడి కూడా ఉండడం పట్ల పోలీసులు లాఠీచార్జీ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన నాయకులతోపాటు గ్రామస్తులకు గాయాలయ్యాయి. పోలీసులు లాఠీచార్జ్ చేయడం పట్ల గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల లాఠీఛార్జ్ చేయడంతో గ్రామానికి చెందిన జెల్ల దుర్గయ్య తలకు గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే సర్పంచ్ అనిల్‌రెడ్డి నాయకులు మోహిద్ కిరణ్ కుమార్‌కు సైతం గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులు లాఠీచార్జ్ చేయడం పట్ల గ్రామస్తులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. లింగంపేట్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల వద్ద పోలింగ్ కేంద్రం వద్ద అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణకు దిగడంతో పోలీసులు అక్కడికి చేరుకొని చెదరగొట్టారు. చెదురుముదురు ఘటనతో లింగంపేట్ మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న యువత



ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ఎమ్మెల్యే

ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్ గురువారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే తన స్వగ్రామం నల్లమడుగులోని ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ బూత్ 166 వద్దకు తన ఇంటి నుంచి సతీసమేతంగా బయలుదేరారు. అనంతరం పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి భార్గవి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు..

గాంధారి: మండల కేంద్రంలో యువకులు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మదన్ మోహన్

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మదన్ మోహన్..

సదాశివనగర్: మండల కేంద్రంలోని ఆదర్శ పోలింగ్ కేంద్రం రైతు వేదిక సదాశివనగర్‌లో ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ సందర్శించారు. ఆయన వెంట కామారెడ్డి జిల్లా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య, సదాశివనగర్ వైఎస్ ఎం.పి.పీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు..

మండలంలోని ప్రతి గ్రామంలో ఉదయం నుంచే ఓటు వేయడానికి బారులు తీరారు. ఓటును ఉత్సాహంగా వేశారు. పురుషుల కంటే మహిళలే ఎక్కువగా పాల్గొన్నారు. మోడెగాంలో ఓటర్లకు ప్రత్యేకంగా కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేశారు.

సదాశివనగర్‌లో ఎన్నికలు ప్రశాంతం..

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎస్సై యన్.రాజు తెలిపారు.

ఎర్రపహాడ్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే..

తాడ్వాయి: మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఎలాండ్డి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి దంపతులు గురు వారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎం ద్రయాల్ గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బాన్సువాడలో ఘనవిజయం సాధించబోతున్నట్టు తెలిపారు. బాన్సువాడ ప్రజలు తనకు బ్రహ్మరథం



ఓటు హక్కును సద్వినియోగం మాజీ ఎమ్మెల్యే, సతిమణి, కుమారుడు

పట్టారన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాన్సువాడను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని వివరించారు. స్పీకర్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలు గట్టి గుణపాటమే చెప్పారన్నారు. శ్రీనివాస్‌రెడ్డి అరాచకాలకు ప్రజలు విసిగి వేసారి పోయారని ఆయన తెలిపారు.

తాడ్వాయిలో 83 శాతం పోలింగ్

తాడ్వాయి: మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 5 గంటల వరకు కొనసాగింది. మండలంలో 83 శాతం పోలింగ్ నమోదైంది. చిట్యాల, సోమారం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అధికారులు స్పందించి వెంటనే గొడవలను సద్దుమణిగిం చారు. మధ్యాహ్నం వరకే 60 శాతం పైనే పోలింగ్ నమోదైంది. ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ బూతులకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో పార్టీల నాయకులు డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. వివిధ పార్టీల నాయకులు రాత్రి సమయంలో ఎక్కడ పంపిణీ చేస్తున్నారనే విషయమై ఆరా తీస్తూ గ్రామాల్లో తిరిగారు. గురువారం ఉదయం సైతం కొన్ని గ్రామాలలో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని సమాచారం తెలుసుకొని పోలీసులు తనిఖీలు నిర్వహించారు.